# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.05.08.2025.

## పోలీసు కానిస్టేబుల్స్ గా సెలెక్ట్ అయిన హోంగార్డులను మేమేంటోతో సత్కరించి అభినంధించిన నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు

మూడు రోజుల క్రితం ప్రభుత్వం వారు విడుదల చేసిన పోలీసు కానిస్టేబుల్ ఫలితాలలో విజయవాడలో హోంగార్డులుగా పనిచేస్తూ కానిస్టేబుల్స్ గా సెలెక్ట్ అయిన 21 మంది హోంగార్డులు. ఈ రోజు పోలీసు కమిషనర్ వారి కార్యలయం నందు పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు కానిస్టేబుల్స్ గా సెలెక్ట్ అయిన హోంగార్డులతో సమావేశం అయ్యి వారితో మాట్లాడి వివరాలను తెలుసుకుని వారిని అబినంధించి మేమేంటో తో సత్కరించినారు.

ఈ సంధర్బంగా నగర పోలీసు కమిషనర్ గారు మాట్లాడుతూ....... ముందుగా సెలెక్ట్ అయిన హోంగార్డులను అభినంధించారు. వారు ఏం చదువుకున్నారు, వారికి టెక్నాలజీ పరంగా ఏం నేర్చుకున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ పరంగా వారి స్థితిగతులను గూర్చి అడిగి తెలుసుకున్నారు, పెళ్ళైన హోంగార్డుల యొక్క భార్యలు ఏం చదువుకున్నారు, ఉధ్యోగం చేసేవారు ఎంతమంది, అడిగి తెలుసుకుని మహిళలు కూడా జాబ్ చేసేలాగా వారిని ప్రోత్సహించాలని తద్వారా కుటుంబ పరిస్థితులు ఆర్ధికంగా మెరుగుపడి పిల్లలు ఉన్నత స్థాయిలకు చేరుకుంటారని పలు సూచనలు చేశారు. ఈ క్రమంలో సిబ్బంది ప్రతి ఒక్కరూ టెక్నాలజీ పరంగా సి.సి.కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్స్ ఆపరేట్ చేయడం, సి.సి.టి.ఎన్.ఎస్., కంప్యూటర్ స్కిల్స్, సి.డి.ఆర్.అనాలసీస్ మొదలైన టెక్నాలజీ తెలిసి ఉండాలని, శిక్షాణా కేంద్రాలలో కొత్తగా వచ్చిన చట్టలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అన్నిటిలో మెరుగ్గా రాణించి రోల్ మోడల్ గా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, హోంగార్డు ఆర్.ఐ. శ్రీ సుధాకర్ రెడ్డి గారు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

★★★